TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :07 ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ శుక్రవారం.01.08.2025 పేజీలు : 8, వెల:రూ.1.00

## ప్రజలకు చేరువయ్యేందుకే పాదయాత్ర



పరిగి, దోమ :అమృత్ తెలంగాణ: బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం పోరాడేందుకు ఈ నెల 6వ తేదీన ఢిల్లీలో ధర్నా చేపడుతామని, ఈ పోరాటంలో ప్రజలందరూ తమ వెంట ఉండాలని, ఎప్పుడైతే పోరాటం ప్రజా ఆందోళనగా మారుతుందో అప్పుడు విజయం సాధిస్తామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. ప్రజలకు చేరువయ్యేందుకే తాము పాదయాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. 'జై బాబు, జై భీమ్, జై సమ్మిదాన్' కార్యక్రమంలో 'జనహిత' పాదయాత్రను వికారాబాద్ జిల్లా పరిగి మండలం రాఘవపూర్‌లో గురువారం ఆమె ప్రారంభించారు. ఈ పాదయాత్రలో టీపీసీసీ మహేష్ కుమార్‌గౌడ్, మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. రాఘవపూర్ నుంచి పరిగి వరకు ఈ పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో ప్రేమతో, కష్టపడి పాదయాత్రకు వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాదయాత్ర అనే ఆచారం చాలా పురాతనమైనదని, దేశంలోని మసీదులు, దేవాలయాలు వంటి పవిత్ర స్థలాలకు వెళ్లినప్పుడు నడుచుకుంటూ వెళ్తామని అన్నారు. 3,500 కిలోమీటర్ల పాదయాత్ర చేసి రాహుల్ గాంధీ తమకు కొత్త దారి చూపించారని తెలిపారు. ఆయన చూపించిన దారిలో తామూ నడుచుకుంటూ ప్రజల మధ్యకు వచ్చామని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఎప్పుడు మాట్లాడిన తెలంగాణను మోడల్‌గా చెప్తారని తెలిపారు. రాబోయే రోజుల్లో పేదలను అభివృద్ధి చేసే విధంగా ముందుకు కొనసాగుతామని అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి గ్రామస్థాయిలో కూడా పార్టీ అధికారంలో ఉంటే మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. పాదయాత్ర అనేది కాంగ్రెస్ పార్టీలో నరానరాల జీర్ణించుకుపోయిన అంశమని అన్నారు. పాదయాత్ర ద్వారానే దేశాన్ని చూడగలిగామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో ఉద్యమాలు, ఎన్నో యాత్రలు చేశారని గుర్తు చేశారు. ఆరు గ్యారంటీలు ఇచ్చినందుకు ప్రజలు పార్టీని నమ్మారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పదేండ్ల కాలంలో ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆరోపించారు. బీజేపీ మెడలు వంచి బీసీ రిజర్వేషన్స్ తెచ్చుకునే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తామని తెలిపారు. నిజాం ప్రభువు వదిలేసిన లక్షల కోట్ల భూములను కేసీఆర్ ప్రయివేట్ వ్యక్తులకు అమ్ముకున్నారని విమర్శించారు. ఈ యాత్ర నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

## మహిళా భద్రత కోసం కఠిన చర్యలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో మహిళల భద్రత కోసం కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) తెలిపారు. సమిష్టి పోరాటంతోనే మానవ అక్రమ రవాణ నివారణ సాధ్యమని నొక్కి చెప్పారు. అన్ని విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని రెడ్‌హిల్స్‌లో గల ఫ్యాప్సీ భవనంలో ప్రజ్వల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ సీహెచ్.పంచాక్షరి, అడిషనల్ డీజీపీ మహేశ్ భగవత్, మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, తదితరులు పాల్గొన్నారు. మానవ అక్రమ రవాణ తీరును వివరిస్తూ నృత్య ప్రదర్శనలను, షార్ట్‌ఫిలిమ్‌లను ప్రదర్శించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణాను నిరోధించే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. మానవ అక్రమ రవాణాను అడ్డుకుంటున్న ప్రజ్వల ఫౌండేషన్ చైర్మెన్ సునీతా కృష్ణన్‌ను అభినందించారు. 32 వేల మంది అమ్మాయిలను వ్యభిచారం కూపం నుంచి ఆమె విముక్తి కల్పించారని కొనియాడారు. ఆమె బాటలో అమ్మాయిలు, మహిళల కోసం పనిచేస్తున్న ఆరుగురు ప్రముఖులను సన్మానించడం సంతోషకరమన్నారు. మానవ అక్రమ రవాణా వెనుక పెద్ద ముఠా ఉందని చెప్పారు. ప్రాణాలకు తెగించి ఆ ముఠాపై పోరాటం చేస్తున్నవారి కృషిని కొనియాడారు. సమాజంలో కొందరు దుర్మార్గులు మహిళల శరీరాలతో వ్యాపారం చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. వాళ్ళతో వ్యాపారం చేసి ఆస్తులు కూడ పెట్టే వారికి తల్లి, అక్కచెల్లెళ్లు లేరా? అని ప్రశ్నించారు. ఇంట్లో మహిళలను పెట్టుకుని, ఇతర మహిళలతో వ్యాపారాలు చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో మహిళా భద్రత కోసం తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నామ న్నారు. మహిళలకు ఎస్‌హెచ్‌జీ గ్రూపుల ద్వారా రుణాలను ఇస్తున్నామనీ, వడ్డీని కూడా ప్రభుత్వమే చెల్లిస్తున్నదని తెలిపారు. మహిళా సంఘం సభ్యులకు రూ.10 లక్షల ప్రమా బీమా, రెండు లక్షల లోన్ బీమా అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘం అంటే కేవలం ఆర్థిక స్వావలంబనే కాదనీ, అది మహిళల్లో సామాజిక భద్రతను, మానసిక ధైర్యాన్ని కలిగిస్తోందని అన్నారు.

## ప్రతి అడుగు ప్రజల కోసమే



హైదరాబాద్ అమృత్ తెలంగాణ: తమ ప్రభుత్వం వేసే ప్రతి అడుగు తెలంగాణ ప్రజల కోసమేనని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.. గురువారం హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయ ప్రాంగణంలో రూ.1.5 కోట్లతో తెలంగాణ ఇండస్టియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ (టీజీఐఐసీ) నిర్మించిన 'వెయిటింగ్ ఏరియా'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలల కాలంలో తీసుకున్న ప్రతి నిర్ణయం ప్రజల కోసమేనని గుర్తు చేశారు. ”యూఎస్ కాన్సులేట్‌కు ప్రతి రోజూ 3వేల మందికి పైగా సందర్శకులు వస్తుంటారు. వేచి చూసేందుకు సరైన సౌకర్యాలు లేక ఇక్కడి కొచ్చేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. క్షేత్రస్థాయి లో అధ్యయనం చేసి ఎక్కడెక్కడె ఏం అవసరమో గుర్తించి అందు కనుగుణంగా అత్యాధునిక వసతులతో కూడిన వెయిం టింగ్ ఏరియాను అందుబాటులోకి తీసుకొ చ్చాం. కేవలం పారిశ్రామిక, సాంకేతిక రంగాలకే పరిమితం కాకుండా, ప్రజల రోజువారీ జీవితాల్లో మార్పు తెచ్చేందుకు మా ప్రభుత్వం తీసుకుం టున్న చొరవకు ఇది నిదర్శనం' అని శ్రీధర్‌బాబు వివరిం చారు. ఫార్మా, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్, ఈవీ రంగా ల్లో అమెరికా రాష్ట్రానికి అగ్రగామి వ్యాపార భాగస్వామి ఉందని అన్నా రు. తెలంగాణ ఐటీ ఎగుమతుల్లో 38 శాతం ఉత్తర అమెరికా కు జరుగు తున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హైదరా బాద్ అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ జెన్నిఫర్ లార్సన్‌కు మంత్రి వీడ్కోలు

హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు మంత్రి శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణ, అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందిం చడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం, దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## రెండు సీల్డ్ కవర్లల్లో....సర్కారుకు కాళేశ్వరం నివేదిక



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చేరింది. ఈమేరకు చైర్మెన్ పీసీ ఘోష్ గురువారం 650 పేజీలతో కూడిన తుది నివేదికను రెండు సీల్డ్ కవర్లల్లో నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాకు హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో అందజేశారు. రాహుల్‌బొజ్జా వెంటనే ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.రామకృష్ణారావుకు ఇచ్చారు. ఈ నివేదికను సీఎస్ కార్యాలయంలోని లాకర్‌లో భద్రపరిచినట్టు తెలిసింది. ఇదిలావుండగా గత బీఆర్ఎస్ సర్కారు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుల్లో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ కోసం 2023 డిసెంబరులో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగతా బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు తలెత్తడంపై విజిలెన్స్ విచారణతోపాటు నేషనల్‌డ్యామ్ సేఫ్టీఅథారిటీ(ఎన్‌డీఎస్ఏ)తోఅధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్టు విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయవిచారణ చేయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

## వృత్తిలో నైపుణ్యానికి డ్యూటీమీట్లు దోహదం




వరంగల్ :అమృత్ తెలంగాణ: పోలీస్ అధికారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకు పోలీస్ డ్యూటీమీట్లు దోహదపడతాయని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పీటీసీ మామూనూర్ వేదికగా గురువారం ఏర్పాటు చేసిన రెండవ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌ను అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో రాష్ట్రంలో ఏడు జోన్లతో పాటు సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్లు, సీఐడీ ఇంటెలిజెన్స్, యాంటీ నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీ వింగ్, జీఆర్‌పీ, ఐటీఅండ్‌టీ, అక్టోపస్, గ్రేహౌండ్స్ విభాగాలకు చెందిన సుమారు నాలుగు వందలకుపైగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైటిఫిక్ ఎయిడ్, యాంటీ సబటేజ్ చెక్, కంప్యూటర్, డాగ్ స్క్వాడ్, ప్రొఫెషనల్ ఫొటోగ్రఫీ, వీడియో గ్రఫీలకు సంబంధించిన 25 విభాగాల్లో పోటీపడనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూతన ఉత్తేజంతో ఈ పోటీల్లో పాల్గొన్న అధికారులకు అభినందనలు తెలియజేశారు. దేశంలో నేర దర్యాప్తుతో పాటు అన్ని విభాగాల్లో తెలంగాణ మొదటి, రెండు స్థానాల్లో నిలవడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. మీరందరూ కష్టపడి పని చేయడం ద్వారా మనకు ఈ కీర్తి ప్రతిష్టలు వచ్చాయని, అలాగే జాతీయ స్థాయిలో డ్యూటీ మీట్‌లో చక్కటి ప్రతిభ కనబరిచి అన్ని విభాగాల్లో పతకాలను సాధిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ.. వరంగల్‌లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం ఇది రెండోసారని, 2008లో ఇక్కడ డ్యూటీ నిర్వహించినట్టు గుర్తుచేశారు. ఇటీవల జరిగిన 68వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్‌లో రాష్ట్ర పోలీసులు 18 పతకాలు సాధించిన తొలి రాష్ట్ర పోలీస్‌గా తెలంగాణ ఘనత సాధించిందని, ఇదే రీతిలో త్వరలో జరిగే జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. అంతకు ముందు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై వివరించారు. సీఐడీ డీఐజీ నారాయణ నాయక్, ఎస్పీ రాంరెడ్డి, డీసీపీలు అంకిత్‌కుమార్, షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, పీటీసీ ప్రిన్స్‌పాల్ పూజ, కమాండెంట్లు రాంకుమార్, రామకృష్ణ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జిలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్‌తో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమించాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న ఆమోదముద్ర వేశారు. కాగా తెలంగాణ హైకోర్టులో సంఖ్యా పరంగా చూస్తే మొత్తం 42 మంది జడ్జిలు ఉండాలి. తాజాగా ప్రమాణ స్వీకారం చేసిన జడ్జీలతో కలిపి ప్రస్తుతం వీరి సంఖ్య 30కి చేరింది.

## స్పీకర్ అనర్హత వేటు వేయాలి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని నిరూపించిన సుప్రీంకోర్టుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కోర్టులను తప్పుదోవ పట్టించాలన్న కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కొని అంతిమంగా సత్యమే గెలిచిందన్నారు. గౌరవప్రద స్పీకర్ పదవిని అడ్డం పెట్టుకుని రాజ్యాంగ వ్యతిరేక ఫిరాయింపుల రాజకీయానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ లాంటిదని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుపై కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ తన నిజాయితీ, నిబద్ధతను నిరూపించుకోవాలని సూచించారు. పార్టీ మారితే అనర్హత వర్తించాలని పాంచ్ న్యారు సూత్రాన్ని వల్లె వేస్తున్న రాహుల్ సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతించాలన్నారు. పార్టీ ఫిరాయింపులపై రాష్ట్రానికో నీతి సూత్రం కాంగ్రెస్ భవిష్యత్ రాజకీయాలకు సరికాదనీ, ఆ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. సుప్రీం తీర్పుతో రానున్న మూడు నెలల్లో 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని భావిస్తున్నామని చెప్పారు. ఉప ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని ప్రకటించారు.

## భారత్ పై 25 శాతం టారిఫ్ విధించిన డొనాల్డ్ ట్రంప్



హైదరాబాద్ : అమెరికాకి డొనాల్డ్ ట్రంప్ రెండో అధ్యక్ష పదవీని చేపట్టిన తరువాత సంచలనాలకు కేరాఫ్ అడ్రస్ గా మారాడు. ఇతర దేశాలపై కీలక ఆర్థిక నియమాలను తీసుకుంటూ.. భారీ సుంకాలను విధిస్తూ.. ప్రపంచ వాణిజ్యంలో తనదైన ముద్ర వేశాడు. ఇప్పటికే పలు దేశాలపై అధిక సుంకాలు విధించిన ట్రంప్.. తాజాగా భారత్ ను కూడా అదే జాబితాలో చేర్చాడు. భారత్ పై 25 శాతం దిగుమతి సుంకాలు అమలు చేయనున్నట్టు ప్రకటించాడు. ఈ కొత్త సుంకాల విధానం ఆగస్టు 01వ తేదీ నుంచి అమలులోకి వస్తుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. "భారత్ మా మిత్ర దేశం అయినప్పటికీ.. ఎన్నో సంవత్సరాలుగా వారి మనం స్వల్ప స్థాయిలోనే వాణిజ్యం కొనసాగిస్తున్నాం. ఇందుకు ప్రధాన కారణం భారత్ విధించే సుంకాలు ప్రపంచంలోనే అత్యధికంగా ఉండటం.

# నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్.



మల్లాపూర్ అమృత్ తెలంగాణ జూలై 31మండల కేంద్రంలోని రైతు వేదికలో సబ్ కలెక్టర్ B.S లతతో కలిసి మల్లాపూర్ మండలానికి సంబంధించిన రేషన్ కార్డ్స్ పంపిణి చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, ఎమ్మర్వో రమేష్ ,అధికారులు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

# గాంజా గస్తీకి సిద్ధమైన పోలీసు అక్కలు

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ఈరోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ పోలీసు అక్కలుగా పనిచేస్తున్న మహిళా పోలీస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి, మిషన్ గంజా గస్తీ కింద బలమైన సందేశాన్ని ఇచ్చారు. గత ఆరు నెలలుగా KGBV పాఠశాలల్లో పోలీసు అక్కలు నేరుగా పిల్లల చెంతకు వెళ్ళి, నెలలో ఒకరోజు వారితో గడిపి విద్యార్థుల సాధక బాధకాలను తెలుసుకుంటూ, పిల్లలతో మమేకమై, ఆనందంగా, ఉత్సాహంగా సమయం గడుపుతూ, వారితో కలసి భోజనం చేసి, విద్యార్థుల్లో నమ్మకం, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా పోలీసు అక్కలు తమ పాత్రను నిబద్ధతతో నిర్వహిస్తారు. అదే నిబద్ధతతో "పోలీస్ అక్కలు తమ స్టేషన్ పరిధిలో, గంజాయి సంబంధిత కార్యకలాపాలను నిర్మూలించడంలో చురుకుగా పాల్గొనాలి". మాదక ద్రవ్యాల నిర్మూలన పై పోలీసు అక్కలు ముఖ్యంగా యువతకు అవగాహన కార్యక్రమాలు కల్పించి, యువతను చైతన్య పరచాలని సూచించారు. "పోలీసు అక్క విధులను ఎలా అయితే నిబద్ధతతో నిర్వహిస్తున్నారో అదే విధంగా మిషన్ గాంజా గస్తీ కూడా మహిళా అధికారుల దైనందిన పోలీసింగ్‌లో భాగంగా మారాలి" అని స్పష్టం చేశారు. సమీక్ష అనంతరం గంజా గస్తీ ప్రచారంలో పాల్గొననున్న పోలీస్ అక్కలకు బ్యాడ్జిలు,బ్యాగులు, టీ-షర్టులు పంపిణీ చేశారు.

# నారిశక్తి కార్యక్రమం పై పోలీసు అక్కలతో మాట మంతి



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : నారిశక్తి కార్యక్రమం పై పోలీసు అక్కలతో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ సమీక్ష జరిపి వారి సాధక బాధకాలను చర్చించారు. ప్రతి బుధవారం నిర్వహించబడుతున్న నారిశక్తి కార్యక్రమం లో భాగంగా, ఈరోజు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ పోలీసు అక్కలతో ముఖాముఖి నిర్వహించి ఈ కార్యక్రమాన్ని మరింత ప్రభావశీలంగా చేయడానికి కార్యాచరణ రూపొందించారు. నారీ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీసులు ప్రతి బుధవారం పెట్రోలింగ్ మరియు 100 కాల్స్ నిర్వహించడం నిర్మల్ జిల్లాలో గత ఆరు నెలలుగా తెలిసిందే!! పోలీసు అక్కలు కూడా ఎంతో ఉత్సాహంతో పాల్గొని తమ అనుభవాలు, విజయాలను పంచుకున్నారు ,ఈ కార్యక్రమం వారిని ఎంతగానో ప్రభావం కలిగించింది అని డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పంచుకున్నారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తన వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ, మహిళ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు - కుటుంబాన్ని మరియు ఉద్యోగ బాధ్యతల్ని సమన్వయం చేసుకుంటూ పని చేయాలని సూచించారు. పోలీసు అక్క, నారీ శక్తి - అనేవి ఎప్పటికీ కొనసాగాలి. ఇవి ఉద్యోగ సంతృప్తిని అందించడమే కాక, పోలీస్ వ్యవస్థలో మహిళల పాత్రను బలోపేతం చేస్తాయి అని పేర్కొన్నారు.

# చించోలి.బి శివారులో జిల్లా కోర్టు భవనానికి భూమి కేటాయింపు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లా కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని అధికారులు కేటాయించారు. సారంగాపూర్ మండలంలోని చించోలి.బి గ్రామ శివారులో 6.32 ఎకరాల భూమిని కోర్టు భవన నిర్మాణానికి కేటాయించారు. గురువారం ఈ స్థలాన్ని రెవెన్యూ, న్యాయ శాఖాధికారులు కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో డిఎల్ఎస్ఏ కార్యదర్శి రాధిక, ఆర్డీఓ రత్నాకళ్యాణి, తహసిల్దార్ శ్రీదేవి, ఇతర న్యాయ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన గంగాధర్‌కు ఘన సన్మానం.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని వ్యవసాయ శాఖలో గత 32 సంవత్సరాలుగా కార్యాలయ సహాయకుడిగా సమర్థవంతంగా సేవలందించిన గంగాధర్ నేడు (గురువారం) పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆయనకు శాలువా కప్పి, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొని ఆయన సేవలను ప్రశంసించారు.

# సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన అధికారులకు ఘన సత్కారం.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలి పదవీ విరమణ పొందిన ఏఆర్ఎస్ఐ జి సంతోష్ రెడ్డి, కానిస్టేబుల్ రాథోడ్ గణపతి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా పూలమాలలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి సన్మానం. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

పోలీసు వ్యవస్థలో సుదీర్ఘకాలం పాటు సేవలందించి ఈరోజు పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ స్వయంగా తన కార్యాలయానికి ఆహ్వానించి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా పూలమాలలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి సన్మానించడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు సాయుధ దళంలో చురుకుగా విధులు నిర్వర్తిస్తూ అధికారుల మరియు పలువురు ఎస్పీలచే ప్రశంసలు పొందిన ఎఆర్ఎస్ఐ జి సంతోష్ రెడ్డి మరియు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తున్న రాథోడ్ గణపతి లు పదవీ విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం ఇద్దరు అధికారులు కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని కోరుకున్నారు. వీలైనంతవరకు వ్యాయామం చాతనైన పనులు చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉండాలని తెలిపారు. ఎలాంటి సహాయ సహకారాలైన జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు.

ఇద్దరు అధికారుల వివరాలు

జి సంతోష్ రెడ్డి - ఆర్మర్డ్ రిజర్వ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్.

1989 బ్యాచ్ లో ఆదిలాబాద్ జిల్లా నందు పోలీసు కానిస్టేబుల్ గా వ్యవస్థలోకి అడుగుపెట్టి బెల్లంపల్లి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలలో చురుకుగా విధుల నిర్వర్తిస్తూ అధికారుల ప్రశంసలనందుకున్నారు. 2013 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2020 సంవత్సరంలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందడం జరిగింది. సాయుధ పోలీసు దళంలో కమ్యూనికేషన్ వ్యవస్థ నందు ఎక్కువ కాలం విధులు నిర్వహించడం జరిగింది. సర్వీసులో తన సేవలను గుర్తించిన అధికారులు సేవా పథకం మరియు ఉత్కృష్ట సేవా పథకాలను అందజేసి గౌరవించింది. 36 సంవత్సరముల పాటు పోలీసు వ్యవస్థలో వివిధ స్థాయిలో వివిధ ప్రాంతాల్లో వివిధ అధికారుల వద్ద విధులు నిర్వర్తించి ఎలాంటి రిమార్కులు లేకుండా ఈరోజు పదవీ విరమణ పొందినందుకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ఇరువురు అధికారులకు అభినందనలు తెలియజేశారు.

రాథోడ్ గణపతి

1989 బ్యాచ్ నందు కానిస్టేబుల్ గా పోలీస్ వ్యవస్థలోకి అడుగుపెట్టి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు అన్ని పోలీస్ స్టేషన్ల నందు విధులు నిర్వర్తించి ఈరోజు పదవి విరమణ పొందడం జరిగింది. ప్రస్తుతం ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు నిధులు నిర్వర్తిస్తున్న రాథోడ్ గణపతి కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానం జరిపి సాదరంగా సాగనంపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, ఏఆర్ డిఎస్పి కమతం ఇంద్ర వర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సిసి కొండ రాజు, సిబ్బంది వామన్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జంగు బాయి దేవస్థానాన్ని దర్శించుకున్న మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ప్రసిద్ధి గాంచిన ఆదివాసుల ఆరాధ్య దైవం జంగుబాయి ని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వారికీ ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి పూజ కార్యక్రమలు చేయించారు. ముందుగా జంగు బాయి గుహలో హరితిపెట్టి పూజ కార్యక్రమలు ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చేర్మెన్ సేడ్మకి ఆనంద్ రావు, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రాజ్ గోండ్ సేవ సమితి జిల్లా అధ్యక్షులు మాడవి శ్రీను తదితరులు ఉన్నారు.

# ఆదిలాబాద్ టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో బనకచర్ల పై బిఆర్ఎస్ కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు చేస్తున్న దుష్పచారం ఖండించిన తెలుగుదేశం పార్టీ ఆదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జి అల్లూరి రాజారెడ్డి




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ బనకచర్ల ప్రాజెక్టు గురించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీష్ రావులు పని కట్టుకుని బనకచర్ల ముందు ఉంచి ప్రాంతీయ విభేదాలు సృష్టించి భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో ఎదగా రాదని ప్రయత్నం చేస్తున్నారు బిఆర్ఎస్ నాయకులు చేసే ప్రచారాలు స్వార్థంతో, మోసపూరిత ప్రసంగాలు ప్రజల గమనిస్తున్నారు. బనకచర్లపై రెండు రాష్ట్రాల విజ్ఞప్తులను కేంద్రం పరిశీలించి నిర్ణయం వెలువరించిన తరువాత ఎవరికి అందవలసిన వాటవారికి రాని నాడు మాట్లాడాల తప్ప ఇలా ప్రతిరోజు చెప్పిన అంశం మీద పలుమార్లు అబద్ధాలు ఆడడం బిఆర్ఎస్ కేసిఆర్ కుటుంబానికి అలవాటుగా మారింది. ఆనాడు తెలంగాణ బిల్లుకు వ్యతిరేకంగా పార్లమెంటులో ప్లే కార్డులు పట్టిన జగన్ స్నేహితుడు అయ్యాడు కేసీఆర్ కు టికెట్ ఇచ్చి టీఆర్ఎస్ కు ఓట్లు వేయించిన పార్టీ శత్రువు అయింది. తెలంగాణ రావడానికి ఉపయోగపడిన మహబూబ్నగర్ ఎంపీగా కేసీఆర్ కు తెలుగుదేశం పార్టీ ఓట్లు వేయించిన పార్టీ శత్రువు అయింది. తెలంగాణలో టిడిపి బాలపడటం తో బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని బయపడి ఈలా ప్రతి రోజు మా నాయకుడు చంద్రబాబు నాయుడు పై అక్కడి ప్రాజెక్టు లపైన బిఆర్ఎస్ నాయకులు అవకులు చేవకులు మాట్లాడుతున్నారు దీన్ని తీవ్రంగా ఖండిస్తున్న రాబోయే రోజుల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్తారు. టిడిపి ఆదిలాబాద్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జి అల్లూరి రాజారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నూనె సతీష్, ఎన్. పెంటన్న, మహిళా నాయకురాలు అంబుబాయి, సరస్వతి, మండల నాయకులు ఆరె రాజన్న, అనిత, రాధా, మైనార్టీ పట్టణ నాయకులు ఖలీల్ ఖాన్, ముజేహిద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులతో పేద ప్రజలకు ఆహార భద్రత: -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ బైంసా న్యూస్ : ప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ రేషన్ కార్డుల వల్ల పేద ప్రజలందరికీ ఆహార భద్రత కలుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు మేలు కలుగుతుందని తెలిపారు. తానూర్ మండలానికి గాను 1853 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 2575 రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డుల కొరకు గానీ, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు గాను దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు పొందిన వారు క్రమం తప్పకుండా తమ కోటా బియ్యాన్ని పొందాలన్నారు. ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని అందిస్తుందని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ సంతోషకరమైన విషయం అని అన్నారు. పేదలకు ప్రతి నెలా బియ్యం అందిస్తున్నందుకు గానూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు ఇబ్బందులు తీరుతాయని అన్నారు. ఈ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, ఇతర అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన... ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్





ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా బాసర జులై 31 అమృత్ తెలంగాణ బాసర మండల కేంద్రంలోని రూ.16 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ఉప కేంద్రాలను నిర్మిస్తామన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటానని, ఈ క్రమంలో స్థానిక ప్రజలకు మరింత వేగవంతమైన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. అధికారులు నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మహిళా సంఘాల ద్వారా హస్తకళలకు ప్రోత్సాహకం

**జాతీయ స్థాయిలో పెంబి మండల ఆస్పిరేషన్ బ్లాక్ కు నాల్గవ స్థానం రావడం గర్వకారణం.**
**ఆకాంక్ష హాత్ కార్యక్రమ ప్రారంభ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**





అమృత్ తెలంగాణ: మహిళల ఆలోచనలు వెలుగులోకి తెచ్చేందుకు మహిళా సంఘాలు తోడ్పాటునిస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఆకాంక్ష హాత్ కార్యక్రమాన్ని కలెక్టర్ ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వస్తు ప్రదర్శనలను ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తో కలిసి వీక్షించారు.

అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో పెంబి మండలంలో చేపట్టిన కార్యక్రమాలకు గాను దేశవ్యాప్తంగా 500 మండలాలకు గాను పెంబి మండలానికి 4 వ ర్యాంకు వచ్చిందని అన్నారు. పెంబి మండలాన్ని ఉత్తమ మండలంగా తీర్చేలా కృషిచేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలోనే పలువురు జిల్లా ఉన్నతస్థాయి అధికారులు రాష్ట్రస్థాయిలో జరగబోవు కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదుగా కాంస్య పతకాన్ని అందుకోనున్నట్లు తెలిపారు. పెంబి మండలాన్ని ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్ మండలం గా మార్చమని అన్నారు. మూడు నెలల పాటు జరిగిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం వల్ల సాధ్యమయింది అన్నారు. పెంబి మండలానికి విద్య, వైద్యం, వ్యవసాయం, పోషణ, సాంఘీక అభివృద్ధి అంశాల్లో మెరుగైన వృద్ధి సాధించామని తెలిపారు. గర్భిణీ స్త్రీ ల నమోదు, డయాబెటిస్ స్క్రీనింగ్, సప్లిమెంటరీ న్యూట్రీషియన్ లలో వందశాతం, పరిపూర్ణత సాధించడంతో పాటుగా భూ హెల్త్ కార్డుల జారీలో 70 శాతం, మహిళా సంఘాల రుణాల విషయంలో 94 శాతం పరిపూర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలు ప్రభుత్వం అందించే రుణాలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని అన్నారు. నీతి అయోగ్ ఆకాంక్ష హాత్ కార్యక్రమం నేటి నుంచి ఆగస్టు 4 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు రోజులపాటు మహిళా సంఘాల హస్తకళలు ప్రదర్శనలతో పాటు, అమ్మకాలు ఉంటాయని చెప్పారు. ఆ తర్వాత ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, నీతి అయోగ్ పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ నకు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. తెండి మండలం ఉత్తమ స్థానంలో నిలిచేందుకు కృషిచేసిన



**రిబ్బన్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా అధికారు, పెంబి మండల అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారులు అంకితభావంతో పనిచేయడంతోనే ఉత్తమ ర్యాంకు సాధ్యమైందని అన్నారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సొంత కాళ్లపై నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలను ప్రదర్శించారు. పెంబి మండల అధికారులు, అంగన్వాడీలు, ఏఎన్ఎం, ఆశాలు, ఇతర ఫ్రంట్ లైన్ ఉద్యోగులను కలెక్టర్ ఎమ్మెల్యేలు శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు అంబేద్కర్ కలెక్టర్, అదన కలెక్టర్, ఎమ్మెల్యే తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా అధికారులు, పెంబి మండల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, మహిళా స్వయం సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవి విరమణ కార్యక్రమం...

**పదవి విరమణ పొందిన ఉపాధ్యాయున్ని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు మిత్రులు....**



పదవి విరమణ సందర్భంగా శాలువాతో గోరేకర్ శంకర్ ఉపాధ్యాయుడిని సన్మనిస్తున్న ఉపాధ్యాయ బృందం




ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.సి రాష్ట్ర ప్రతినిధిని సన్మానిస్తున్న, మండల విద్యాధికారి శివచరణ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాంకిడి ప్రధానోపాధ్యాయులు నటరాజ్, చిచ్చుపల్లి ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ పలువురు ఉపాధ్యాయ బృందం

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా:-వాంకిడి జులై 31 అమృత్ తెలంగాణ వాంకిడి మండలం చిచ్చుపల్లి ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ పదవి విరమణ పొందిన గోరేకర్ శంకర్:- సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాను సారం:- విశిష్ట అతిథిగా పాల్గొన్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చైర్మన్ డాక్టర్ సాప పండరి:- ఈ సందర్భంగా డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాంకిడి మండలం, చిచ్చుపల్లి గ్రామంలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ,ఈ రోజు పదవి విరమణ పొందడం ఎంతో విచారకరమని, ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూనే, సామాజిక సేవలో ముందున్న వ్యక్తి అని,పేద,బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఏనలేని కృషి చేసిన వారిని,ఎంతో కష్టపడి 1986 సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తిలో చేరి మీ సుదీర్ఘ ప్రయాణంలో ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత శిఖరాలకు చేర్చిన మహానీయుడని, పేద పిల్లలకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, పెన్నులు తన సొంత డబ్బులతో అందించిన మహనీయుని, ఆధ్యాత్మిక మందిరాలకు వారి వంతు ఆర్థిక సహకారాన్ని అందించడం,ఇలా వారి సేవలను మాటల రూపంలో వర్ణించలేమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు"""మత్తు పదార్థాలకు యువత జీవితం చిత్తు""" అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శివచరణ్ మాట్లాడుతూ ఏస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి. రాష్ట్ర ప్రతినిధులు డాక్టర్ సాప పండరి మా మండలంకు రావడం,యువతకు వ్యసనాలపై అవగాహన కల్పించడం, బహుమతులు అందించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాంకిడి ప్రధానోపాధ్యాయులు నటరాజ్, చిచ్చుపల్లి ఏం.పి.పి.ఏస్ ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్,విశ్రాంత ఉపాధ్యాయులు గోరేకర్ జయరాం,ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు,ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన గజానన్ కు కలెక్టర్ సన్మానం





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకుడిగా విధులు నిర్వహించిన గజానన్ పదవీ విరమణ సందర్భంగా గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని గజానన్ అందించిన సేవలను ప్రశంసిస్తూ ఆయన విధానాలు, నిబద్ధత ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో

అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులలో, ఏటీఎంలలో, గోల్డ్ లోన్ కార్యాలయాలలో అలారం వ్యవస్థ సక్రమంగా పనిచేయాలి.

**ప్రజల ఆర్థిక రక్షణకై కలిసికట్టుగా పనిచేసి నేరాల నియంత్రణకు కృషి చేద్దాం.**
**నెలకు ఒకసారి భద్రత అంశాలలో ఏటీఎంలో వద్ద, బ్యాంకుల లాకర్ల వద్ద సెల్ఫ్ ఆడిట్ చేసుకోవాలని సూచన**
**నగదు, బంగారం ఉండే ప్రదేశాలలో సీసీటీవీ మరియు మోషన్స్ సెన్సార్స్, అలారం వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలి**
**అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉన్న అలారం వ్యవస్థను వినియోగించాలి.**
**బ్యాంకులలో, ఏటీఎం లలో ఉన్న భద్రత అంశాలపై సమీక్ష సమావేశం**
**పాల్గొన్న అన్ని ప్రధాన బ్యాంకుల అధికారులు సిబ్బంది. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ప్రజల ఆర్థిక రక్షణకై జిల్లా పోలీసులు మరియు బ్యాంకు అధికారులతో ఈరోజు పోలీసు హెడ్ క్వార్టర్స్ నందుగల ముఖ్య సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి అధ్యక్షతన సంయుక్త సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రధాన బ్యాంకుల ముఖ్య అధికారులు మరియు రీజనల్ అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎంతగానో నమ్ముతూ బ్యాంకుల నందు తమ డబ్బులు నగదు బంగారు ఆభరణాలు సురక్షితంగా ఉంటాయని నమ్మి పోలీసు వ్యవస్థపై నమ్మకంతో ఉంటారని దానిని ఓమ్ము చేయకుండా కలిసికట్టుగా పనిచేస్తూ నేరాల నియంత్రణకు కృషి చేద్దామని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ముఖ్యంగా బ్యాంకు లాకర్ల నందు ఏటీఎంల నందు బ్యాంకు చెస్టుల నందు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన సెన్సార్ లను సీసీటీవీ కెమెరాలను అలారం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ అలారం వ్యవస్థ బ్యాంక్ అధికారులకు దగ్గర్లో ఉన్న పోలీసు అధికారులకు వచ్చే విధంగా చూడాలన్నారు. నెలకు ఒకసారి ఏటీఎంలో వద్ద బ్యాంకుల వద్ద భద్రతా చర్యలు విషయంపై సెల్ఫ్ ఆడిట్ చేసుకుంటూ పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. రాత్రి సమయాలలో ప్రత్యేకంగా బ్యాంకుల వద్ద ఏటీఎం ల వద్ద గస్తీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏటీఎంల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవడం మంచిదని సూచించారు. అధిక మొత్తంలో నగదు తరలించే సమయంలో వీలైనంత సెక్యూరిటీ సిబ్బందిని అప్రమత్తంగా ఉండే వారిని నియమించుకోవాలని సూచించారు. జాతీయ రహదారితో ఉన్న ఏటీఎం ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని దానితోపాటు వారాంతపు సమయంలో ఎక్కువ నగదు ఉండకుండా బ్యాంకు నియమాలను అతిక్రమించకుండా తగు చర్యలను చేపట్టాలని సూచించారు. దొంగలు నవీన పద్ధతులను ఉపయోగించడం తో మరింత అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ పెరిగిపోయిన కారణంగా మోసాలకు పాల్పడుతున్న వారి అకౌంట్లను ఫ్రీజ్ చేసే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని దీనికి జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేకంగా ఒక సైబర్ క్రైమ్ బృందాన్ని ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మ్యూల్ అకౌంట్ ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్న కారణంగా వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటి వివరాలను ఎప్పటికప్పుడు పోలీసు అధికారులకు చేరవేస్తూ, అందజేయాలని సూచించారు. మ్యూల్ అకౌంట్ ల సమాచారం వివిధ బ్యాంకుల సమన్వయంతో పోలీసు అధికారులతో కలిసికట్టుగా ఉంటూ నేరాల నియంత్రణ కృషి చేయాలని సూచించారు. ప్రతి ఏటీఎంల నందు రెండు డివిఆర్లు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బ్యాంకు లు మరియు ఏటీఎంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు, కె ఫణిదర్, బ్యాంకు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్









అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గ న్యూస్ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ విభాగాలు, స్టోర్, ఇంజక్షన్ రూమ్, మందుల గదులను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులను, సిబ్బందిని వివిధ అంశాలపై ప్రశ్నించి పలు సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బాలింతలు, గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణలో వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసదుపాయాలు అందుబాటులో ఉండేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చట్ట బద్దత కోసం ఢిల్లీలో ధర్నా: ఎమ్మెల్యే కుంభం

భువనగిరి :అమృత్ తెలంగాణ: 42 శాతం బిసి రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5న పార్లమెంట్ ముందు నిరసన, 6న జతర్మతర్వద్ద ధర్నా, 7న అధికారులు కలిని నివేదిక అందజేత కార్యక్రమం టీపీసీసీ అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రూ.43 కోట్లు కేటాయించారని, మొదటి దశగా రూ.10 కోట్లు మంజూరు చేశారని, లో వోల్టేజి నివారణకు అదనంగా 10 సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గురుకుల పాఠశాలలు అవస్థలకు చిరునామాగా మారాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం పెంచిన మెస్ చార్జీలతో హాస్టల్, గురుకులాల విద్యార్థులు కడుపునిండా అన్నం తింటున్నారని, గురుకులాల నిర్వహణపై బీఆర్ఎస్ నేత హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని విమర్శించారు. ఈ మేరకు నియోజకవర్గంలోని పోచంపల్లి, వలిగొండ, భువనగిరి గురుకులాలకు, భువనగిరిలో డిగ్రీ కళాశాల కోసం మరోక శాశ్వత భవనాల నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆమోదం తెలిపారని, అవసరమైన స్థల సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. భువనగిరి నియోజకవర్గానికి నర్సింగ్కళాశాల, బీసీ డిగ్రీ కళాశాల మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రతిపాదించిన మూడు రహదారుల విస్తరణ పనులు,రూ.13.60 కోట్లతో శంకుస్థాపన చేసిన పనులు త్వరలో ప్రారంభం కానున్నట్టు, నాలుగు జంక్షన్ల అభివద్ధి పనులు డిపిఆర్ దశలో ఉన్నట్టు తెలిపారు. రూ.20 కోట్ల అమత్ పనులను,రూ.2.50 కోట్లతో డబ్బులు బెడ్ రూమ్ ఇళ్లలో చేపట్టిన మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

# బజార్ హత్నూర్ మండలం లోని pacs కేంద్రం ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ గురువారం బజార్ హత్నూర్ మండలం లోని pacs ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా pacs కేంద్రాన్ని సందర్శించి e pass మిషన్, రశీదు బుక్, స్టాక్ రిజిష్టర్, ఎరువుల గోదాం లను పరిశీలించారు. యూరియా 26 టన్నులు అందుబాటులో ఉన్నాయని, ఈ రొజు 52 మందిరైతులు యూరియా తీసుకెళ్లారని గోవర్ధన్ స్టాక్ అసిస్టెంట్ కలెక్టర్ కు వివరించారు.

## గుడిహాత్నూర్, బజార్ హాత్నూరు మండలం లోని రైతువేధికలో గురువారం ఏర్పాటు చేసిన ఆహార భద్రత కార్డులుపంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ నియోజక వర్గం శాసన సభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొని లబ్దిదారులకు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అన్నారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని అమ్మితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని , ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఇస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగ చేసుకోవాలనీ తెలిపారు. అలాగే కూరగాయలు విరివిగా పండించాలని, ఇంటి ఆవరణలో పలు కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తదితర ఈ సందర్భంగా అర్హులైన లబ్దిదారులు ఆడిషన్స్, కొత్త కార్డులు గుడి హత్నూర్ 158, బజార్ హత్నూర్ 160 మంది లబ్దిదారులకు కలెక్టర్, ఎంఎల్ఏ, అదనపు కలెక్టర్ , ప్రజాప్రతినిధులు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్రవంతి, MRO కవిత ఎంపిడిఓ,, రెవెన్యూ , పౌరసరఫరాల శాఖ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు అందే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆదిలాబాద్ పాయల్ శంకర్ అన్నారు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన, రాష్ట్ర నిధులతో ఇల్లు లేనటువంటి పేదవారందరికీ ఇల్లు అందజేయాలని ఆలోచనతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. గురువారం జైనథ్ మండలం లోని జైనథ్. బెల్గాం. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేసి.. నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ ఫలాలు అర్హులైన పేదవారికి మాత్రమే అందాలన్నారు. ప్రభుత్వ పథకాలు ఏవి వచ్చినా అర్హులైన వారికి అందే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. నియోజకవర్గంలోని లబ్ధిదారులు ఎవరు కూడా మధ్యవర్తులను నమ్మవద్దని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి తక్కువ ధరకే సిమెంట్ లభించే విధంగా కంపెనీలతో మాట్లాడుతానని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు బిజెపి నాయకులు కరుణాకర్ రెడ్డి రాందాస్ రాకేష్ రెడ్డి విజయ్ అశోక్ రెడ్డి. రమేష్. సూర్య. అశోక్.. సాయి. విశాల్. నరేష్. ప్రతాప్ ఉషన్న తదితరులు ఉన్నారు..

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**ముందస్తు అనుమతులు లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం.**

**ఆగస్టు 1 నుండి 31 తారీఖు వరకు నిబంధనలు వర్తిస్తాయి**

**నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు. ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణ భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి ఆగస్టు ఒకటి నుండి 31 వ తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈ మేరకు గురువారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ – 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను




తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్



భువనగిరి :అమృత్ తెలంగాణ: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరూ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం రోజు భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, మాట్లాడారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో ఉన్నాయి, అవి ఏ దశలో ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారులు అందరూ వేగంగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. డబ్బులు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి సోమవారం మీ అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయని లబ్ధిదారులకు సూచించారు.ఇండ్లు ప్రారంభించడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే మీ గ్రామంలో మహిళా సంఘాల ద్వారా లోన్ తీసుకొని ఇంటి నిర్మాణాలు వేగంగా చేపట్టాలన్నారు.

## సూపర్ హాట్ లో నేహాశర్మ కైపెక్కిస్తుందే!



నేహా శర్మ అందాల సరాగాల గురించి చెప్పాల్సిన పనిలేదు. బ్యూటీ సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా విరుచుకుపడుతుంది. ఇన్ స్టాగ్రామ్.. ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో రెగ్యులర్ గా టచ్ లో ఉంటోంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో హీటెక్కిస్తుంటుంది. గడిపేస్తోంది. యూత్లో ఎప్పటికప్పుడుడు చర్చకొస్తుంటుంది. రేర్ గా సిస్టర్ ఐశాశర్మతోనూ ఫోటో సెషన్స్ లో పాల్గొంటోంది. అక్కా-చెల్లి ఇద్దరు కలిసి అందాల దాడికి దిగారంటే? ఆ కథ వేరుగా ఉంటుంది. అయితే ఈసారి అంతటి సాహసానికి పూనుకోలేదు. నేహా శర్మ సోలోగానే అందాల విందు చేసింది. ఇదిగో ఇక్కడిలా ఆరెంజ్ రంగు ఫ్లోరల్ దుస్తుల్లో అందాల ఆరబోతే పనిగా పెట్టుకుంది. క్లీవేజ్ షో సహా థైషో ఆద్యంతం కుర్రాళ్లలో సలపరం పుట్టిస్తుంది. సోఫాపై సగం మడిచిన కాలితో కాకలు రేపుతోంది. విరహావేదన భంగిమలో ఆద్యంతం ఆకట్టుకుంటుంది. షోల్డర్ లెస్ ఫ్లోరల్ క్యాజువల్స్ లో నేహా ఆహా అనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. నేహాశర్మ అభిమానులు ఆద్యంతం ఆసక్తికర కామెంట్లు పోస్ట్ చేస్తూ మరింత హీటెక్కిస్తున్నారు.

## అక్కడా సౌత్ భామలు సత్తా చాటాలంటోన్న రెజీనా!



రెజీనా కసాండ్రా టాలీవుడ్ లో అప్పుడప్పుడు కనిపించినా? కోలీవుడ్ ..బాలీవుడ్ లో మాత్రం బాగానే సినిమాలు చేస్తోంది. రెజీనా కసాండ్రా టాలీవుడ్ లో అప్పుడప్పుడు కనిపించినా? కోలీవుడ్ ..బాలీవుడ్ లో మాత్రం బాగానే సినిమాలు చేస్తోంది. సొంత భాష తమిళం అమ్మడిని బాగా ఆదుకుంది. వచ్చిన అవకాశాల్ని వినియోగిం చుకుని ఖాళీ లేకుండా పనిచేస్తోంది. ఆరేడేళ్లగా బాలీవుడ్ లో నూ సినిమాలు చేస్తోంది. ఇటీవల రిలీజ్ అయిన జాట్ కేసరి చాప్టర్ 2 చిత్రాలతో మంచి విజయాలు అందుకుంది. నటిగా రెజీనా మరింత పరిణతి చెందింది. ఐటం పాటల్లో సైతం అలరిస్తుంది. తాజాగా రెజీనా సౌత్..నార్త్ భామలను ఉద్దేశించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంది. ఆవేంటో ఆమె మాటల్లోనే. నేను పంజాబీ అమ్మాయి పాత్ర పోషించలేను. పోషించినా అది పరిపూర్ణం కాదు. కానీ ఒక పంజాబీ అమ్మాయి సౌత్ లో ఎలాంటి పాత్ర వచ్చినా పోషించగ లదు. అలాంటి వారిని చాలా క్లోజ్ గా చూసాను. సొంత భాషలో సినిమాలు చేయడం ఏ నటికైనా కంఫర్ట్ గానే ఉంటుంది. కానీ ఒకే భాషకు పరిమితమైతే నటిగా పరిపూర్ణం అయినట్లు కాదు. ఎలాంటి పాత్ర పోషించినా ఆ పాత్ర ప్రభావ వంతంగా ఉండాలి. రెజీనా మంచి పాత్ర పోషించిందని మాట్లాడుకోవాలి. అంత ప్రభావాన్ని చూప గలిగే స్థాయికి చేరుకోవాలనేది నా ఆకాంక్ష. సౌత్ భామలు నార్త్ లో ఎక్కువ సినిమాలు చేయాలని కోరుకుం టున్నాను. అందకు భాష అడ్డంకిగా మారకూడదు. 20 సంవత్స రాలుగా పరిశ్రమలో ఉంటున్నాను. 2018 నుండి హిందీ సినిమాలు చేస్తున్నాను. ఈ ప్రయాణంలో సౌత్ భామలు నార్త్ లో కనిపించింది చాలా తక్కువ.

అక్కడ పరిశ్రమలో మన వాళ్లను చూడాలనుకుంటున్నాను. నేను హిందీలో ప్రావీణ్యం సంపా దించాను. చదవగలను..రాయగలను. కానీ మరింత పర్ఫెక్షన్ కోసం హిందీ ట్యూటర్ కూడా ఉన్నారు. భాషపై ఎంత పట్టుంటే? అంతగా పరిశ్రమలో రాణించగలం అంది.

## అల్లర్ల కేసులో నటి అరెస్ట్... బిగ్ ట్విస్ట్ ఏమిటంటే..?

గత ఏడాది బంగ్లాదేశ్ లో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులో బంగ్లాదేశ్ నటి నస్రత్ ఫరియాను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు.గత ఏడాది విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిలో ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా.. ప్రస్తుతం భారత్ లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఆమె పార్టీ అవామీలీగ్ మద్దతుదారులైన హిందూ మైనారిటీలు, వారిప్రార్థనా మందిరాలపై పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. ఈ క్రమంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సమయంలో యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత హసీనాపై హత్య సహా పలు అభియోగాలపై కేసులు నమోదయ్యాయి. నాడు ఆమె బంగ్లా నుంచి పారిపోయి భారత్ వచ్చేశారు. ఈ క్రమంలో ఆమె పార్టీ నేతలతోపాటు, సన్నిహితులపైనా హత్య కేసులు పెట్టారు.ఈ సమయంలో ఆమెబయోపిక్ లో నటించిన నటిపైనా కేసు పెట్టడం గమనార్హం.అవును.గత ఏడాది బంగ్లాదేశ్ లో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులో బంగ్లాదేశ్ నటి నస్రత్ ఫరియాను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఉదయం ఢాకా నుంచి థాయిలాండ్ కు వెళ్తుండగా.. షాజలాల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లోని ఇమ్మిగ్రేషన్ చెక్ పాయింట్ వద్ద ఆమెను అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు! ఈ సందర్భంగా స్పందించిన ఢాకా ఎయిర్ పోర్ట్ ఇమ్మిగ్రేషన్ యూనిట్ వర్గాలు.హసీనా దేశాన్ని వదిలి పారిపోయిన సమయంలో జరిగిన అల్లర్లలో ఆమెపై హత్యాయత్నం కేసు నమోదయ్యిందని, అందులో భాగంగానే అధికారులు ఆమెను కస్టడీలోకి తీసుకున్నారని తెలిపాయి.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



నేహామాలిక్ హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com